

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 166 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 25 అక్టోబర్ 2025 | వెల : 4/-



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం

# స్పీడ్ పెంచిన పార్టీలు

నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో ప్రచారంలో స్పీడ్ పెంచాలని అన్ని రాజకీయ పార్టీలు నిర్ణయం

ఏడు డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రచారం చేయాలని కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశం

ఎన్నికల ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలకి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం శనివారం నుంచి హోరెత్తనుంది. నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో ప్రచారంలో స్పీడ్ పెంచాలని అన్ని రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నారు. ఏడు డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రచారం చేయాలని కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశించింది. ఎన్నికల ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలకి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార బాధ్యతలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, పలువురు కీలక నేతలకు అప్పగించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై నిన్న (గురువారం) ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో ఆ పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం నుంచి నందినగర్‌లోనే కేసీఆర్ ఉండి ఎన్నికల ప్రచార సరళిని సమీక్షించనున్నట్లు సమాచారం. ఎన్నికలు అయ్యే వరకు నందినగర్‌లోనే ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక్కడే ఉండి ఎన్నికల ప్రచార వ్యూహాన్ని పర్యవేక్షించనున్నారు కేసీఆర్. అలాగే, ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనుంది టీబీజేపీ. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డితో పాటు బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీజేపీ ప్రచారానికి ఉత్తరప్రదేశ్ , గోవా రాష్ట్రాల సీఎంలు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.




# నిద్రలోనే సజీవ దహనం

- కర్నూలు బస్సు ప్రమాదం..
- మృతదేహాలకు ప్రమాదస్థలి వద్దే డీఎన్ఏ, పోస్టుమారం టెస్టులు
- కర్నూలు సమీపంలో ప్రైవేట్ బస్సులో ఘోర అగ్నిప్రమాదం
- ప్రమాదంలో సుమారు 20 మంది ప్రయాణికులు సజీవ దహనం
- గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలు, ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం
- డీఎన్ఏ పరీక్షల రిపోర్టుల ఆధారంగా మృతదేహాల అప్పగింత
- నలుగురు క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స
- మృతులకు కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం.. ఒక్కొక్కరికి..



హైదరాబాద్/కర్నూలు

కర్నూలు సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటన లో సుమారు 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా, మృతదేహాలను వెలికితీశారు. అయితే, మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో, ఘటనా స్థలంలోనే వైద్య బృందాలు పోస్టుమార్టంతో పాటు డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలను సేకరిస్తున్నాయి. డీఎన్ఏ రిపోర్టులు వచ్చిన - మిగతా3లో

## విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

- సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు
- కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు
- జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను
- భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు.
- మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది

హైదరాబాద్

విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. - మిగతా3లో





## భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు

- కాబుల్ నదిపై డ్యామ్‌ల నిర్మాణం
- పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.
- ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు
- కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు



## నీతీశ్ కుమార్ నాయకత్వంలో అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది

- యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం
- ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది
- ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు
- ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మోదీ



## ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్

- మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన
- 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది.
- ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోంది

## ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డిమాండ్

కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి

ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే డిమాండ్

ఇది నిర్లక్ష్యం లేదా కుట్ర అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసిన శివకుమార్

గతవారం ఇలాంటి ఘటనే జరిగినా చర్యలు తీసుకోలేదని ఆరోపణ



## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన

- తీవ్రంగా స్పందించిన జైశంకర్
- మైనార్టీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడాలన్న ఐరాస
- ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవన్న జైశంకర్
- ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని వ్యాఖ్య



## కేసులు పెట్టి లోపలేస్తాం

- ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం వార్నింగ్..
- కర్నూలు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి
- బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటాం
- రవాణా శాఖ తనిఖీలు చేస్తే వేధింపులని ట్రావెల్స్ యజమానులు ఆరోపిస్తున్నారు

హైదరాబాద్

కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరికలు జారీ చేశారు. ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని తెలిపారు. బస్సు యజమానుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా జరిగితే.. హత్య నేరం కింద కేసులు పెట్టి లోపలేస్తామని మంత్రి పొన్నం హెచ్చరించారు. స్పీడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని సూచించారు. రవాణా శాఖ తనిఖీలు చేస్తే - మిగతా3లో



# భారత్ తరహాలో ఆఫ్ఘనిస్తాన్ చర్యలు

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ అడుగుజాడల్లోనే ఆఫ్ఘనిస్తాన్ నడుస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించి కునార్/కాబుల్ నది నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. సుప్రీం నేత మౌలావి హిబాతుల్లా అకుండజాద ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. జలశాఖ మంత్రి ముల్లా అబ్దుల్ లతీఫ్ మన్సూర్ ఎక్స్‌లో రియాక్టు అయ్యారు. స్వంత జాలలను నియంత్రించుకునే హక్కు ఆఫ్ఘన్లకు ఉందన్నారు. స్వదేశీ కంపెనీలే ఆ నది సమీపంలో నిర్మాణాలు చేపడుతాయన్నారు. పాక్, ఆఫ్ఘన్ మధ్య ఉన్న డురాండ్ సరిహద్దుల్లో ప్రతి రోజు హింస చోటుచేసుంటకున్నది. ఆ బోర్డర్ సుమారు 2600 కిలోమీటర్ల దూరం ఉంటుంది. తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్ర సంస్థకు ఆఫ్ఘన్ మద్దతు ఇస్తున్నట్లు పాకిస్థాన్ ఆరోపించింది. అయితే ఘర్షణల నేపథ్యంలో తాలిబన్ కీలక నిర్ణయం తీసుకున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎలాగైతే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారు. ఆ తరహాలోనే ఆఫ్ఘనిస్థాన్ ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యింది. పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తున్కా ప్రావిన్సులో ఉన్న చిత్రాల్ జిల్లాలోని హిందూ కుష్ పర్వత శ్రేణుల నుంచి



కునార్ నది ప్రవహిస్తుంది. ఆ నది తొలుత దక్షిణ దిక్కుకు ప్రయాణిస్తుంది. కునార్, నాన్‌ఘర్ ప్రావిన్సు మీదుగా ప్రవహిస్తూ కాబూల్ నదిలో కలుస్తుంది. ఆ రెండు నదులకు తోడుగా పీచ్ నది కలుస్తుంది. ఇక ఆ మూడు నదులు కలిసి పాకిస్థాన్‌లో తూర్పు దిశగా ప్రవహిస్తాయి. పంజాబ్ ప్రావిన్సులోని అట్టాక్ సిటీలో సిందూ నదిలో అది కలుస్తుంది. ఖైబర్ ఫక్తున్కా ప్రాంతంలో కాబుల్ నది కీలకమైంది. వ్యవసాయం, తాగు నీరు, విద్యుత్తు శక్తి జనరేషన్‌కు ఆ నీటినే వాడుతుంటారు. అయితే పాక్‌లోకి ప్రవేశించే ప్రాంతంలో ఆ నదిపై డ్యామ్‌లు నిర్మించాలని తాలిబన్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది

# నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది

**సమస్తిపూర్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలను అటు ఎన్డీయే.. ఇటు ఇండియా బ్లాక్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు సమస్తీపూర్ జిల్లాలోని కర్పూరీ గ్రామం అందుకు వేదికైంది. బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్ కు నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులను కలిశారు. ఈ సందర్భంగా రోజ్‌గార్‌మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. "యువతకు సాధికారత కల్పించడమే మా కూటమి ప్రాధాన్యం. ఫెస్టివల్ సీజన్‌లో ఆఫర్ లెటర్స్ అందుకోవడం వేడుకలను రెట్టింపు చేస్తుంది. ఈ రోజు 51 వేల మంది యువత ఆ ఆనందాన్ని పొందుతున్నారు. అది నాకు ఆనందాన్నిస్తోంది. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారికి కృతజ్ఞతలు" అని మోదీ అన్నారు. "తమ నాయకుడు తేజస్వీ యాదవ్ అని మరి మీ నేత ఎవరు" అంటూ ఇండియా బ్లాక్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నీతీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అన్ని రికార్డులను బ్రేక్ చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తుంది" అని వెల్లడించారు. అధికార కూటమి సీఎం అభ్యర్థి నీతీశ్ అని మోదీ చెప్పడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



బిహార్ రాజకీయాల్లో కులం కీలక పాత్ర పోషిస్తుంది. ఎన్నికల ఫలితాలు నిర్ణయించడంలోనూ కుల సమీకరణాలదే ముఖ్య భూమిక. ఈ పరిస్థితిని మార్చేందుకు కొన్ని దశాబ్దాల క్రితమే పోరాడిన నేత కర్పూరీ ఠాకూర్. తన ఊరు పితౌంఝియాలో కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. అట్టడుగున ఉన్నవారిని రాజకీయంగా చైతన్య పరిచారు. ముఖ్యమంత్రి స్థాయికి చేరినా పూరి గుడిసెలోనే ఉండేవారు. బిహార్‌కు రెండు పర్యాయాలు (డిసెంబరు 1970 నుంచి జూన్ 1971 వరకు, డిసెంబరు 1977 నుంచి ఏప్రిల్ 1979 వరకు) సీఎంగా సేవలందించి తన పాలనా దక్షతతో జన నాయక్‌గా చెరగని ముద్ర వేసుకున్నారు. గతేడాది ఆయన శత జయంతి వేళ కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నతో గౌరవించింది. మొదటిసారి నితీశ్ కుమార్‌ను ఎన్డీయే ప్రచార ముఖంగా ప్రస్తావించారు. అయితే, ఎన్నికల తర్వాత ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతారా? అనే విషయం స్పష్టంగా చెప్పలేదు. ఎక్కడా కూడా సీఎం అభ్యర్థి అనే మాట ప్రస్తావించకుండానే.. ఈసారి కూడా సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లబోతున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలం టూ తేజస్వి సవాల్‌పై ప్రధాని మోదీ స్పందించినట్లయింది. కాగా, బీజేపీ.. తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించడంలో వెను కడుగు వేస్తోందంటూ మహాఘట్‌బంధన్ విమర్శించింది. సీఎం నితీశ్ కుమార్ పార్టీ జేడీ(యూ)ని ఖతం చేయడానికి బీజే పీ కుట్రలు సాగిస్తోందంటూ తేజస్వీ యాదవ్ నిప్పులు చెరి గిన సంగతి తెలిసిందే. గత ఎన్నికల్లో నితీశ్‌ను సీఎం అభ్యర్థి గా ప్రకటించిన బీజేపీ ఈసారి ఎందుకు ప్రకటించడం లేదు? దీని వెనుక అసలు కారణం ఏమిటి?" అంటూ తేజస్వీ ధ్వజమెత్తారు.

# ఏపీలో ఘోర బస్సు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. 19 మంది ప్రయాణికులు సజీవదహనమైన ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని వెనుక కుట్ర లేదా నిర్లక్ష్యం ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బెంగళూరులోని విధానసౌధలో విలేకరులతో మాట్లాడిన డీకే శివకుమార్, ఈ ఘటనపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "గతవారం కూడా బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే దగ్ధమైంది. నేను ఇటీవల రాయచూర్‌కు వెళ్లినప్పుడు, అక్కడి ప్రజలు నాకు ఆ వీడియో చూపించారు. ఆ బస్సులో మంటలు రాగానే మా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒకరు డ్రైవర్‌ను పట్టుకుని గట్టిగా అరిచి హెచ్చరించడంతో ప్రయాణికులందరూ వెంటనే కిందికి దిగిపోయారు. ఆ బస్సులో సుమారు 20 మంది వైద్య విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తు, స్వల్ప గాయాలతో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. వారి ల్యాప్‌టాప్‌లు మాత్రం కాలిపోయాయి" అని ఆయన గుర్తుచేశారు. అంత పెద్ద ఘటన జరిగినా అధికారులు ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని, పోలీసులు కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తాజా ప్రమాదానికి గురైన బస్సు ఆపరేటర్ బెంగళూరుకు చెందిన వ్యక్తి కావడంతో, ఈ విషయంపై దృష్టి పెట్టాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి, హోం మంత్రి జి.పరమేశ్వరను ఆదేశించినట్లు శివకుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తాజా దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని



ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో, ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేణు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. "నేను, మరికొంతమంది ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ అద్దాన్ని పగలగొట్టి బయటకు దూకేశాం. కానీ, మా కళ్లెదుటే ఎంతోమంది మంటల్లో చిక్కుకుని చనిపోతుంటే ఏమీ చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయాం" అని ఆవేదన వ్యక్తం చేశారు. సోదరిని చూసి తిరిగి బెంగళూరు వస్తుండగా %యూ%-13 సీటులో ప్రయాణిస్తున్నానని వేణు తెలిపారు. "తెల్లవారుజామున 3 గంటలకు బస్సు ఆగింది. మళ్లీ కదలడం మొదలైన కాసేపటికే ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. ఊపిరి ఆడలేదు. ఓ ప్రయాణికుడు తన చేతితో అద్దాన్ని పగలగొట్టాడు. అతనికి గాయమైనా, సుమారు 15 మంది బయటకు రావడానికి సాయం చేశాడు. బస్సు మొదట ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఐదు మీటర్ల దూరంలో నిలబడి తోటి ప్రయాణికులు కాలిపోవడాన్ని చూడాల్సి వచ్చింది. గంట తర్వాత మరో బస్సులో బెంగళూరు చేరుకున్నాను" అని వేణు వివరించారు.

## ఉగ్ర నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్



ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని.. ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ.. ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

**అఫ్గాన్-పాక్ బోర్డర్ మూసివేత ఎఫెక్ట్..**
**కిలో టమాటా ధర 600 పాకిస్థానీ రూపాయలు**

పాక్ తన వాచ్‌లిస్ట్‌లో పలువురు మహిళా బలోచ్ కార్యకర్తల పేర్లను కూడా చేర్చి.. తన హద్దులను దాటిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనివల్ల వారు కఠినమైన పర్యవేక్షణ, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వారి బ్యాంకు ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతాయని పేర్కొంది. బలోచ్ ఉద్యమకారులకు వ్యతిరేకంగా పాక్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం కూడా వారికి లేకుండా ఉండేందుకు ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉపయోగిస్తోందని తెలిపింది. పాక్ చేస్తున్న ఇటువంటి కుట్రలను అడ్డుకోవాలంటే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు అనుగుణంగా ఆ దేశం ఉగ్రవాద నిరోధక చట్టాలను సవరించాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది. బలోచిస్థాన్ ప్రాంతాన్ని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడం కోసం బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఏర్పడింది. పాక్‌లోని అత్యధిక ఖనిజ నిల్వలున్న ప్రావిన్స్‌గా బలోచిస్థాన్‌ను పేర్కొంటారు. ఇక్కడ చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. దీంతో ప్రత్యేక దేశం కోసం బలోచ్ ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

## మూన్‌లైటింగ్ ఆరోపణలు.. అమెరికాలో భారతీయుడికి 15 ఏళ్ల జైలు శిక్ష!



భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. అసలేం జరిగిందంటే.. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

## స్వేచ్ఛా హక్కులపై భారత్‌కు ఐక్యరాజ్య సమితి సూచన



మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ గట్టిగా స్పందించారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐరాస నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐరాస 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితిలో మార్పులు జరిగేలా సంస్కరణలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్య సమితికి భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని, అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. జాత్యాహంకారం, వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను స్విట్జర్లాండ్ ఎదుర్కొంటున్న సంగతిని ఆయన ప్రస్తావించారు.

# నిద్రలోనే సజీవ దహనం

-మొదటిపేజీ తరువాయి

తర్వాత, వాటి ఆధారంగా మృతులను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బంధువులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. మరోవైపు, ఈ ప్రమాదంలో గాయపడిన వారి గురించి కూడా సూపరింటెండెంట్ వివరాలు తెలిపారు. మొత్తం 12 మందికి ఆసుపత్రిలో వైద్యం అందించగా, స్వల్ప గాయాలైన 8 మందికి ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. వీరిలో ఒకరికి తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయని, మిగిలిన ముగ్గురి పరిస్థితి మెరుగ్గానే ఉందని ఆయన వివరించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, గాయపడిన క్షతగాత్రులకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రైవేట్ బస్సుల వేగ నియంత్రణ, భద్రతా చర్యలపై చర్చించేందుకు త్వరలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రవాణా మంత్రులు, అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ బస్సు బైక్ ఢీకొట్టింది. ఈ క్రమంలో మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ దారుణ ఘటనలో బైకర్ శివశంకర్‌తో సహా 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమైనట్లు సమాచారం. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బస్సులో నుంచి దూకడంతో ప్రయాణికుల కాళ్లు, తలకు గాయాలయ్యాయి. ఘటన తర్వాత ఆస్పత్రికి వచ్చిన 11 మంది బాధితుల్లో ప్రస్తుతం నలుగురికి వైద్యం కొనసాగుతోంది. స్వల్ప గాయాలైన మరికొందరు ప్రాథమిక చికిత్స అనంతరం తమ స్వస్థలాలకు బయలుదేరారు.

**సీఎం – పీఎం దిగ్భ్రాంతి**

సీఎం రేవంత్ రెడ్డి ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ



అధికారులతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కోసం హైదరాబాద్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను కూడా ఏర్పాటు చేశారు. గద్వాల కలెక్టర్, ఎస్పీని ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. ఈ ఘోర ప్రమాదంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ప్రధాని సహాయ నిధి నుంచి పరిహారం ప్రకటించారు.

కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం ఆరా

హైదరాబాద్: కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సీఎస్? రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిలతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తక్షణమే ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే హెల్ప్? లైన్? ఏర్పాటు చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించేందుకు జెన్?కో సీఎండీ హరీష్?ను వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు.

గద్వాల కలెక్టర్, ఎస్పీ అక్కడే అందుబాటులో ఉండాలని, బాధిత కుటుంబాలకు అండదండగా ఉండాలని సూచించారు. మృతుల గుర్తింపుతో పాటు క్షతగాత్రులకు అవసరమైన వైద్యసాయం అందించే చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రమాద ఘటనపై తెలంగాణ ప్రభుత్వం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది

ఎం.శ్రీరామచంద్ర- అసిస్టెంట్ సెక్రటరీ-991291954

ఈ.చిట్టిబాబు-సెక్షన్ ఆఫీసర్-9440854433

గద్వాల్ కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం నంబర్-9502271122

కలెక్టరేట్‌లోని హెల్ప్ డెస్క్ నంబర్ 9100901599-9100901598

కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూం నంబర్ 9100901604

గద్వాల్ పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 8712661828

బాధిత కుటుంబాలు.. ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా పంటల నమోదు 98శాతం పూర్తయింది..



**రామాయంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ పంటల నమోదు కార్యక్రమం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెదక్ జిల్లా వ్యాప్తంగా పంటల నమోదు 98శాతం పూర్తయిందని,జిల్లాలో వరి, మొక్కజొన్న ప్రత్తి మినుము పెసర, కూరగాయ పంటలు కలిపి మొత్తం 3,46,510 ఎకరాల్లో సాగు చేయబడ్డాయని వివరించారు.ఈ పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు డిజిటల్ క్రాప్ మరియు సాధారణ పంటల నమోదు విధానాల ద్వారా తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు.పంటల నమోదు ఆధారంగా రైతులకు పంటల కొనుగోలు,కనీస మద్దతు ధర ఎంఎస్పి అందజేత,అలాగే వచ్చే సీజన్‌లో ఎరువులు,విత్తనాల ప్రణాళిక రూపొందించడంలో ఈ సమాచారం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.కనీస నాణ్యత ప్రమాణాలు పాటించినట్లయితే రైతులు ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందగలరని సూచించారు.నాణ్యమైన వడ్లను మాత్రమే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకుడు రాజ్ నారాయణ,నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి,వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్,సీఈవో మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కూలీ కష్టాలు

**అదిలాబాద్ :** పత్తిని ఏరేందుకు కూలీలు దొరక్క రైతులకు తిప్పలు తప్పడం లేదు. అనేక మంది కూలీలు వ్యవసాయ పనులకు దూ రం కావడం... ఇతర పనుల్లో నిమగ్నం కావ డం వంటి సమస్య రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది. చాలామంది ఎవరి పొలంలో వారే పనులు చేసుకోవడంతో పత్తి తీసేందుకు పల్లెల్లో కూలీలు దొరకని పరిస్థితి కనిపిస్తోంది. ఫలితంగా కూలీల కోసం ఆదిలాబాద్ జిల్లా రైతులు పొరుగున ఉన్న మహా రాష్ట్రకు పరుగులు పెడుతున్నారు. అక్కడి కూలీ ధర కంటే అధికంగా చెల్లిస్తామని చెపు తూ ఇక్కడకు తీసుకొస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో రవాణా చార్జీలు సైతం రైతు లే భరిస్తున్నారు.ఈ ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10.66 లక్షల ఎకరాల్లో రైతులు పంట సాగు చేస్తున్నారు. తాజాగా పత్తి పగిలి ఏరేందుకు సిద్ధంగా ఉండటం.. స్థానికంగా కూలీలు దొరక్కపోవడంతో ఉమ్మడి జిల్లాకు చెందిన అనేక మంది రైతులు పొరుగు రాష్ట్రానికి పరుగులు తీస్తున్నారు. సరిహద్దు గ్రామాలతో పాటు కొంత కిన్వాట్, బొందిడి, మాం డ్వి, బోరి ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. కిలో పత్తి తీసేందుకు రూ.10 చెల్లించడంతో పాటు వారు స్థానికంగా కొన్ని రోజుల పాటు నివసించేందుకు నివాసాలు ఏర్పాటు చేయడం.. రేషన్ బియ్యం సైతం సమకూర్చడం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. మరికొన్ని పల్లెలకు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి రోజువారీగా ఆటో చార్జీలు చెల్లిస్తూ కూలీలను తీసుకొస్తున్నారు. వీరితో పాటు ఆదిలాబాద్ వంటి పట్టణాల నుంచి సైతం వందల సం ఖ్యలో పత్తి తీసేందుకు పల్లెలకు వెళ్తున్నారు.

## కాటేస్తున్న కల్తీ కల్లు

**నిజామాబాద్ :** కల్తీ కల్లు కాటేస్తుంది. కల్తీ కల్లు కు ప్రాణాలు హరి మంటున్నాయి. కామారెడ్డి జిల్లాలో పలు సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో కల్తీ కల్లు కు బానిస గా మారి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కల్తీ కల్లు తాగుదామని వెళ్తే కాటికి పంపేశారు..కల్తీ కల్లు లో ఏమేం కలుపుతున్నారో తెలుసా..! కల్తీ కల్లు ప్రాణాలు తీస్తుందని తెలిసినా.. చాలా మంది దానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండ టంతో కల్లు కాంపౌండ్లలోకి వెళ్లి ఆ కల్తీ కల్లు, రసాయనాలు కలిపిన కల్లు తాగి.. ఆరోగ్యాలు పాడు చేసుకుంటు న్నారు. కల్తీ కల్లు తాగి ప్రాణాలు కోల్పోతున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.సహజంగా చెట్ల నుంచి వచ్చే కల్లులో రసాయనాలు, నీళ్లు, ఇతర పదార్థాలు కలిపి భారీ మొత్తం లో తయారు చేసి కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇలాంటి కల్లు తాగడం వల్ల అవయవాలు పనిచేయకుండా పోయి ప్రాణాంతకంగా మారుతోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు తాగడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. కేవలం మత్తు కోసమే కాకుండా.. కల్లులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని చెబుతూ ఉంటారు.అందుకే ఊర్లలో కల్లు తాగడం అనేది పెద్ద సమస్యగా, వింతగా చూడరు. కానీ పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి స్వచ్ఛమైన కల్లు దొరకడం చాలా కష్టం. కల్లులో రసాయనాలు, ఇంకా వేరే వేరే పదార్థాలు కలిపి.. కల్తీ చేసి.. కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇదే ఇప్పుడు పట్టణ ప్రజల ప్రాణాలపైకి తీసుకువస్తోం ది. కల్తీ కల్లు తాగి.. అస్వస్థతకు గురి కావడం, దానికి అలవాటై అనారోగ్యం పాలు కావడం, చివరికి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# విద్య రాని వ్యక్తి విద్యా శాఖ మంత్రి

-మొదటిపేజీ తరువాయి

భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

అందులో 15400 ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 9 వేల గురుకులాల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. 8 వేల గ్రూప్ 4 నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. హెల్త్ డిపార్టుమెంట్‌లో 7 వేల ఉద్యోగాలు ఇచ్చింది బిఆర్ఎస్. జేఎల్ 1300, ఆరు వేల టీచర్ల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది బిఆర్ఎస్. అచ్చంగా కాంగ్రెస్ నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసింది కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వెంటనే 2 లక్షల



ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేం హామి ఇస్తున్నాం. అసెంబ్లీ వేదికగా మీకోసం పోరాటం చేస్తం. మొన్న అడిగితే ఒక్కటే నాడు అసెంబ్లీ పెట్టి పారిపోయిండు. అసెంబ్లీ పెట్టడానికి కూడా భయమే. జెన్కో, జీపీవో, పోలీసు, డిప్యూటీ సర్వేయర్, ఇతర గ్రూప్స్ నోటిఫికేషన్ల కోసం బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది. అన్ని జిల్లా కేంద్రంలో బాకీ కార్డులు పెట్టి యువతను ఏకం చేస్తం. ప్రత్యక్ష పోరాటం బిఆర్ఎస్ చేస్తుంది. మీకు అండగా ఉంటది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

**ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు.**

సీఎం రేవంత్.. దమ్ముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్ రా.. హరీశ్‌రావు సవాల్

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారు అని హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# బోనస్ అడ్డంకులకు చెక్



**నిజామాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఎన్నికల హామీలలో కీలకమైనది వరిలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అందించే పథకం. అయితే ఈ పథకం అమలులో ఆలస్యం అవుతోంది. గత యాసంగిలో ధాన్యం కొనుగోలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా.. సన్న ధాన్యం బోనస్ డబ్బులు నేటికీ పూర్తిగా చెల్లించలేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయి. సుమారు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం సన్న వడ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రమాణాల పాటించకపోవడమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ హామీకి రైతుల్లో విశేష స్పందన లభించింది. అయినప్పటికీ.. బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. సన్న వడ్లు పండించినప్పటికీ.. నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడం వల్ల కొంతమంది రైతులకు బోనస్‌లు జమ కావడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు. రైతులు బోనస్ పొందాలంటే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు.. వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు.ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోతే.. ఆ ధాన్యాన్ని సన్నవడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే.. విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం.. తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా.. రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని.. బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని ప్రభుత్వం సూచిస్తోంది

**అక్రమ మార్గాలు..**

మరో వైపు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వ సన్నబియ్యం పక్కదారి పడుతున్నట్టు సమాచారం అందుతోంది. నిత్యం నిరుపేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని దళారులు వెంకటియ తండా , గిరిపురం ,చిల్లంచర్ల, గ్రా మాల నుంచి అత్యధికంగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తున్నా, సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించడం లేదన్న ఆ రోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ అన్నపూర్ణగా విరాజిల్లుతున్నా, ప్రభుత్వం ఉచితం గా ఇస్తున్న ఈ బియ్యం కొందరి కక్కుర్తి కారణంగా లాభార్జనకు సాధనంగా మారుతోం ది. మరిపెడ మండలం నుండి సూర్యాపేట జిల్లా వంటి సరిహద్దు ప్రాంతాలకు ఈ బి య్యాన్ని రహస్యంగా తరలిస్తున్నట్లు సమాచారం. నల్లబజారులో సాగుతున్న ఈ వ్యా పారంలో, మార్కెట్లో కిలో రూ.50 నుంచి రూ.90 వరకు పలుకుతున్న సన్నబియ్యాన్ని దళారులు రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి కేవలం రూ.10 నుండి రూ.15 ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. పేదల ఆకలిని పెట్టుబడి గా మార్చుకొని ఈ దందా గిరిపురం,అనేపురం, చిల్లంచర్ల కేంద్రంగా సాగుతోంది.సేకరించిన ఈ బియ్యాన్ని కాకరావయి ప్రాంతా నికి భారీఎత్తున చేరవేసి, అధిక ధరలకు అమ్ముకుంటూ లాభాలను ఆర్జిస్తున్నారు. దళారుల ముఠా చాకచక్యంగా ఈ అక్రమ రవాణాను నడుపుతున్నా, అధికారులు కేవ లం నామమాత్రపు చర్యలు తీసుకుని, చేతు లు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ, పేదల సరుకును దోచుకుంటున్న ఈ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అధికారు లు వెంటనే మేల్కొని ఈ సన్నబియ్యం దారి మళ్లింపును పూర్తిస్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.సన్నబియాన్ని ప్రతి ఒక్కరు అమ్ముకుంటున్నారు. అలా అమ్ముకోకుండా తినటం వల్ల లబ్ధిదారులకు చాలా ఆరోగ్యంగా ఉంటుంది. దాంట్లో ఒక రకమైన బాల పోషకాలు కలిగిన మెడిసిన్ ఉం టుంది. కాబట్టి దాన్ని తినటం లబ్ధిదారులు ఆరోగ్యకరంగా ఉంటారు.

# నిరుద్యోగుల ముంగిటికి ఉద్యోగ అవకాశాలు

**సింగరేణి సౌజన్యంతో నిర్వహించిన నాలుగు జాబ్ మేళాలలో 11,000 మందికి ఉద్యోగాలు..**
**రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు.**
**నిరుద్యోగుల హర్షం..**



**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)** నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా మెగా జాబ్ మేళాల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తోంది. ఇప్పటివరకు మధిర,వైరా, గోదావరిఖని భూపాలపల్లి పట్టణాలలో సింగరేణి సౌజన్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాలలో 11వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించడం విశేషం.ఇదే ఒరవడిలో శనివారం 25వ తేదీన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లోను ఆదివారం 26వ తేదీన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సింగరేణి సౌజన్యంతో మెగా జాబ్ మేళాలు నిర్వహించనున్నారు.వీటి నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. జాబ్ మేళా నిర్వహిస్తున్న పట్టణంలోనూ సమీపంలోని గ్రామాల్లోనూ విస్తృత ప్రచారం జరుపుతున్నారు. పోస్టర్లు,మైకుల ద్వారా ప్రచారం కల్పిస్తున్నారు. వాట్సప్ గ్రూపుల్లో కూడా ఈ సమాచారం చేరవేస్తున్నారు.జాబ్ మేళాకు వచ్చేవారు పేరు నమోదు చేసుకోవడం కోసం ఒక క్యూఆర్ కోడ్ ను కూడా రూపొందించి పోస్టర్లలో, వాట్సాప్ గ్రూపుల్లో పొందుపరుస్తున్నారు.ఇది నిరుద్యోగులకు ఎంతో సౌకర్యంగా ఉంది.ఇప్పటికే వేలాది మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.కాగా హైదరాబాద్ లోని పలు ప్రైవేటు కంపెనీల వారిని సంప్రదించి వారికి కావలసిన మానవ వనరుల వివరాలను తెలుసుకొని ఈ జాబ్ మేళాకు రావలసిందిగా ఆహ్వానిస్తున్నారు.సుమారు 200 కంపెనీలను సంప్రదించి జాబ్ మేళాలో వారి స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇంటర్వ్యూలు జరుపుకునేందుకు సౌకర్యాలను కల్పిస్తున్నారు.ఏడో తరగతి మొదలు డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అలాగే డిప్లమా,ఇంజనీరింగ్ వంటి విద్యను అభ్యసించిన వారికి కూడా తగిన ఉద్యోగం కల్పించడానికి ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటివరకు నిర్వహించిన నాలుగు జాబ్ మేళా కార్యక్రమాలలో ప్రతీసారి 80 నుంచి 100 ప్రైవేట్ కంపెనీల వారు హాజరయ్యారు.ఈ కంపెనీల వారు తమ తమ కంపెనీలో గల ఉద్యోగ అవకాశాలను ప్రాంగణంలో ప్రకటిస్తున్నారు.ఈ ఉద్యోగాలకు తగిన అర్హతలు ఆసక్తి గల అభ్యర్థులు స్టాల్స్ కి వెళ్లి దరఖాస్తు చేసుకొని అప్పటికప్పుడు నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు కూడా అందుకుంటున్నారు. దరఖాస్తు చేసిన గంటలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం పట్ల నిరుద్యోగులు తమ సంతోషం ప్రకటిస్తున్నారు.ఇచ్చేది ప్రైవేటు ఉద్యోగమే అయినప్పటికీ ఇదే అవకాశం కోసం తాము గతంలో హైదరాబాద్ వెళ్లి అనేక ప్రైవేటు కంపెనీల చుట్టూ తిరుగుతూ,ఏదైనా ఉద్యోగం ఇవ్వండి అటూ ప్రాధేయ పడుతూ ఉండాల్సి వచ్చేదని వ్యయ ప్రయాసలకు.గురికావాల్సి వస్తుండేదని చెప్తున్నారు. ఈ పరిస్థితికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం సూచనతో రాష్ట్ర పరిశ్రమలశాఖ ఇతర శాఖల నిర్వహణలో సింగరేణి సౌజన్యంతో తమ గ్రామాల వద్దనే జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించటం తమకు ఎంతో సౌకర్యంగా ఉందని,పైసా ఖర్చు లేకుండా ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతున్నామని నిరుద్యోగులు తమ ఆనందం ప్రకటిస్తున్నారు.జాబ్ మేళాకు హాజరుతున్న వారికి అనేక సౌకర్యాలను సింగరేణి సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటితో పాటు వారికి లంచ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు.మధిరలో ఏప్రిల్ 21న నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 5,000 మంది అభ్యర్థులు పాల్గొనగా వీరిలో 2,300 మందికి ఉద్యోగాలు లభించాయి భూపాలపల్లిలో ఏప్రిల్ 27న జరిగిన జాబ్ మేళాలో 3,500 మంది పాల్గొనగా 2,000 మందికి ఉద్యోగాలు లభించాయి. గోదావరిఖనిలో మే 18న నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 5,100 పాల్గొనగా వీరిలో 3,029 మందికి ఉద్యోగాలు లభించాయి.ఈ వరుసలో వైరాలో మే24న నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 12వేల మందికి పైగా నిరుద్యోగ యువత పాల్గొన్నారు.వీరిలో 4,041మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణలో చాలా చురుకుగా వ్యవహరిస్తున్నారు.సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా జాబ్ మేళా కార్యక్రమాలకు సహకారం అందించాలని ఆయన సూచించారు.సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువత కోసమే కాకుండా ఇతరుల కోసం కూడా మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని, నిరుద్యోగులకు వారి విద్యార్హతలకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా సహకరిస్తున్నామని సింగరేణి ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్ తెలియజేశారు.సింగరేణి ప్రాంతంలో దాదాపు అన్ని ఏరియాలలో కూడా ఈ జాబ్ మేళాలను నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. మొత్తం మీద ఈ జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ తెలంగాణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఒక వరంగా మారిందని చెప్పవచ్చు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తహసిల్దార్..



**రామయంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని తోనిగండ్ల,లక్ష్మాపూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ రజనీకుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతుల సమస్యలను తెలుసుకుని,కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.రైతులు తమ పంటలకు సంబంధించి రైస్ మిల్లుల యాజమాన్యాలు లారీల కేటాయింపులో సౌకర్యం కల్పించాలన్నారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని అమ్మకం చేయాలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో రైతులు పంటలను నష్టపోకుండా తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు, అధికారులు సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,అక్టోబర్24 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజక వర్గం పరిధిలో నూతనంగా వివాహం చేసుకున్న నవ జంటలు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.అందులో భాగంగా పలువివాహ శుభకార్యక్ర మాలకు హజరైనూతన వధూవరులను ఆశీర్వదించి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రావెల్స్ బస్సు ప్రమాదం బాధకరం..

**ఉమ్మడి మెదక్ జిల్లా వైఎస్సార్ పార్టీ జిల్లా నాయకులు రాజు**



**అందోల్,అక్టోబర్24(సూర్యరేఖ)** కర్నూలు జిల్లా చిన్న టేకూర్ గ్రామం సమీపంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదం బాధకరమని ఉమ్మడి మెదక్ జిల్లా వైఎస్సార్ పార్టీ జిల్లా నాయకులు రాజు అన్నారు.వైఎస్ఆర్ సీపీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు ఈ మేరకు స్పందించారు. బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా మనసును కలచి వేసిందని అన్నారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.గాయపడిన వారికి తక్షణ వైద్యం అవసరమైన సహాయం ప్రభుత్వం అందించాలని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరారు.

## ఆకతాయిల భారతం పడుతున్న షీటీమ్స్




**మంచిర్యాల,అక్టోబర్24(సూర్యరేఖ)** వెకిలి చేష్టలతో మహిళలను వేధిస్తున్న ఆకతాయిల జిల్లా షీటీమ్స్ భారతం పడుతున్నారు.కాలేజీలు, బస్ స్టాపులు రద్దీ ప్రదేశాల్లో,హాట్ స్పాట్లపై పోలీసుల గస్తీ పెట్టీ నిరంతర నిఘాతో పోకిరీలను నియంత్రించడంలో షీటీమ్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న నలుగురు ఆకతాయిలను శుక్రవారం మంచిర్యాల జిల్లా షిటీమ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.జిల్లా షీటీమ్ ఎస్సై హైమ ఆధ్వర్యంలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై హైమా మాట్లాడుతూ...ఎవరైన ఆకతాయిలు విద్యార్థినులను వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100,రామగుండం షీటీంనెంబర్ 6303923700కు ఫోన్ చేయాలని,లేని పక్షంలో వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ ఆపరేషన్లో షీటీమ్ సభ్యులు శ్రావణ్,జ్యోతి,శ్రీలత, దివ్య,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ అనుబంధాల సుస్థిరతకు గుర్తుగా భాయ్ దూజు వేడుకలు..



**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)** కుటుంబ అనుబంధాల సుస్థిరతను గుర్తు చేస్తూ, సమాజంలో అన్నదమ్ముల సంబంధానికి ప్రాధాన్యం ఇచ్చే ఉత్తమమైన బాయ్ దూజు పండుగ వేడుకలను మందమర్రి మండలంలోని పాకిస్తాన్ క్యాంపు ఖాళీ నగర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరులకు సోదరీమణులు బెల్పత్రి ముల్లుతో కళ్ళకు కాటుక పెట్టి తమలపాకులతో ఆశీర్వదిస్తారు. తమ సోదరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని సోదరీమణులు ఆశీర్వదిస్తారు. ఉత్తరాది వారు బెంగాలీ మహిళలు అత్యంత సాంప్రదాయబద్ధంగా ఈ వేడుకలను నిర్వహిస్తారు. భారతీయ హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన కుటుంబ పండుగగా ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ ద్వితీయ నాడు అక్క చెల్లెల తమ్ముళ్లు అనురాగానికి ప్రత్యేకగా ఈ వేడుక నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అన్నదమ్ముల ప్రేమ బంధాన్ని వ్యక్తీకరించేందుకు, చెల్లి తన అన్నకు తిలక పెట్టి,పూజ చేసి,అతని దీర్ఘాయుష్కు ప్రార్థించే పండుగ బాయ్ దూజు అని, అన్న కూడా సోదరికి బహుమతులు ఇస్తారని కాళీమాత ఆలయ కమిటీ సభ్యురాలు రీనా రానిదాస్,నిర్వహకులు బోడ ధర్మేందర్ తెలిపారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి కుమారస్వామికి డాక్టరేట్ పట్టా..



**నస్పూర్,అక్టోబర్24(సూర్యరేఖ)** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకుడు ఎం.కుమారస్వామికి రసాయన శాస్త్ర విభాగంలో ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. నావెల్ సింథటిక్ అప్రోచెస్ ఆఫ్ పిరిడిన్ ఫ్యూజ్డ్ హెటిరో సైకిల్స్ అండ్ దేర్ బయోలాజికల్ ఇంట్రెస్ట్ అనే అంశం పైన పీహెచ్డీ పట్టా పొందారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ... మంచిర్యాల్ ప్రాంత వాసితో పాటు,ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన ఎం. కుమారస్వామి,నేడు ఇదే కళాశాలలో అధ్యాపకుడిగా పని చేయడం,ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పట్టాను పొందడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం.కుమారస్వామికి కలశాల ప్రిన్సిపల్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని,విద్యార్థులు అభినందనలతో ముంచెత్తారు.

## ఉదారతను చాటుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**నారాయణఖేడ్,అక్టోబర్24(సూర్యరేఖ)** జహీరాబాద్ మండలంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాజు మనేప్ప గత ఏడు సంవత్సరాలుగా రక్త హీనతతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరారు.దీంతో స్పందించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు తన ఉదారతను చాటారు.మెరుగైన వైద్య చికిత్స చేయాల్సిందిగా నిమ్స్ ఆసుపత్రి వైద్యులు సూచించగా,జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ విషయం తెలపగా తక్షణమే స్పందించి సీఎం సహాయనిధి కార్యాలయ అధికారితో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని మెరుగైన వైద్య చికిత్స కోసం రూ.4 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసీ కాపీని శుక్రవారం నిమ్స్ ఆసుపత్రి ఆవరణలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ..ఏం చేయాలో తెలియని దయనీయ స్థితిలో ఉన్న తనకు మరువలేని సహాయం చేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ వెంకటేశం,సంజీవ్ రెడ్డి,నర్సింలు,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజీ పట్టణ అధ్యక్షులు,మొహియుద్దీన్,కోహీర్ మండల మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,యువ నాయకులు మిథున్ రాజ్,ముర్తుజా,ఫిర్దోస్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో మరో 150 బీఎస్సీఅగ్రికల్చర్ సీటు






**కొత్తగా ఏర్పాటు కానున్న మూడు కళాశాలల్లో 90 సీట్లు..**
**బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ సహకారంతో 60 సీట్లు..**
**ఉపకులపతి అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఈఏడాది నుంచి బీఎస్సీ(ఆనర్స్)అగ్రికల్చర్ కోర్సులో మరో 150సీట్లు అందుబాటులోకి రానున్నాయని వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య ప్రకటించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మూడు నూతన వ్యవసాయ కళాశాలలని మంజూరు చేసిందని ఆయన తెలిపారు.హుజూర్ నగర్ లో ఏర్పాటు కానున్న కళాశాలలో 30సీట్లు,కొడంగల్ లో 30 సీట్లు,నిజామాబాద్ లో30సీట్లు అందుబాటులోకి రానున్నాయని జానయ్య వివరించారు.ఇప్పటికే ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి ఈసీట్ల భర్తీకి త్వరలో ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించను న్నట్లు జానయ్య వివరించారు.మరో వైపు మహాత్మా జ్యోతిబాఫూలే తెలంగాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ ఆర్థిక సహకారంతో టీజీ ఈఏపీసెట్-2025లో అర్హత సాధించిన వెనుక బడిన తరగతుల విద్యార్థులకి బీఎస్సీ అగ్రికల్చర్ లో మరో 60సీట్లని ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు జానయ్య పేర్కొన్నారు.ఈ60సీట్లని రాజేంద్రనగర్ వరంగల్ జగిత్యాల,పాలెం సిరిసిల్ల, అశ్వారావుపేట కళాశాలలలో ఒక్కో కళాశాలలో 10సీట్లు చొప్పున భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు.ఈ సీట్లలో ప్రవేశాల కోసం మరియు వెబ్ సైట్లలో మరలా ఈనెల 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవలసిందిగా ఉపకులపతి అల్దాస్ జానయ్య సూచించారు.

# భారతి హైస్కూల్ కరస్పాండెంట్ కొత్తపల్లి రామ్ కుమార్ కు ఉత్తమ విద్యావేత్త అవార్డు



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** విశాఖపట్నంలోని ఫెయిర్ ఫీల్డ్ మారియట్ ఫంక్షనల్ హాళ్ల యందు మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్,స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ వారు నిర్వహించిన ఎడ్యుఐకాన్ 2025అవార్డ్స్ ప్రధానోత్సవాల్లో వైజాగ్ ఎంపీ,గీతం ఇన్స్టిట్యూషన్స్ ప్రెసిడెంట్ భరత్,ట్రస్మా ప్రెసిడెంట్ సాదుల మధుసూధన్,నిసాప్రెసిడెంట్ కులభూషణ్ శర్మ తదితరుల చేతుల మీదుగా భారతి హైస్కూల్ కరస్పాండెంట్,ట్రాస్మా అసిఫ్ నగర్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి రామ్ కుమార్,ఉత్తమ విద్యావేత్త అవార్డు,ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తపల్లి రామ్ కుమార్ మాట్లాడుతూ...కార్వాన్ రాంసింగ్ పురా ప్రాంతంలోని వెనుకబడిన వర్గాల బాల,బాలికలకు విద్యను అందించాలనే తలంపుతో 1999 పాఠశాలను స్థాపించడం జరిగిందన్నారు.అప్పటి నుండి ఇప్పటి వరకు మూడు దశాబ్ధాలుగా విద్యారంగానికి అందిస్తున్న సేవలకు గాను మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్,స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ వారు గుర్తించి ఉత్తమ విద్యావేత్త అవార్డు ప్రశంస పత్రంను అందజేయడం జరిగిందన్నారు. ఈ సత్కారం విద్యను అందించడంలో మరింత భాద్యతను పెంచినట్టు అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు





**నిజాంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** మండల పరిధిలోని జడ్ చెరువు తాండ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ చెల్లె స్వరూప రవి,ల వివాహానికి బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,హాజరయ్యారు.అలాగే ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ మీనాక్షి, దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నందిగామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాళం శ్రీని వాస్ గౌడ్,అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన కాంటారెడ్డి తిరుపతి రెడ్డి,పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచులు సంగు స్వామి, మంగ్యా నాయక్,గోపరి నర్సింలు, మావురంరాజు, లచ్చపేట రాములుగౌడ్,సుభాష్ నాయక్,పంపరి నగేష్ రాజునాయక్,హెడ్ కానిస్టేబుల్ సునీత తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత మెగా వైద్య శిబిరం



**నిజాంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శుక్రవారం 3వ రోజు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం కొనసాగుతుంది.ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఇట్టి అవకాశాన్ని గ్రామాల ప్రజల సద్వినియం చేసుకోవాలన్నారు.డాక్టర్ మోహన్ నాయక్ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పూరి గుడిసెలలో నివసించే వారికి తాత్పత్రిలను అందిస్తూ మానవ దృక్పథాని చాటుతున్న ఆయనకు ఆభగవంతుని ఆశీస్సులు ఉండాలని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజా మహేందర్,నసీరుద్దీన్,మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,వై. వెంకటేశం,కొమ్మట సుధాకర్,సూరారాములు రాజు నాయక్,ప్రశాంత్ గౌడ్,వినయ్ గౌడ్,జాల శ్రీకాంత్, కొమ్మాట నాగరాజు,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో పుస్తక ప్రదర్శన..

**పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జిఈసిహెచ్ విద్యాసాగర్**




**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ లోని సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలోరెండు రోజుల పాటు నిర్వహించే ఈ పుస్తక ప్రదర్శనను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జిఈసిహెచ్ విద్యాసాగర్ ప్రారంభించారు హైదరాబాద్,ఢిల్లీలకు చెందిన 8పబ్లికేషన్స్ ఇక్కడ స్టాల్,లు ఏర్పాటు చేశారు.వివిధ స్టాల్లో ప్రదర్శనకు ఉంచిన పుస్తకాలను రిజిస్ట్రార్,తో పాటు,విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు పరిశీలించి యూనివర్సిటీ లైబ్రరీ లో కొనుగోలుకోసం ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయం లైబ్రేరియన్ డా.వివేకవర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రరీ సైన్స్ డా.ఎన్.పి రవికుమార్ పర్యవేక్షణలో ఈ పుస్తక ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.మొదటి రోజు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రదర్శనను సందర్శించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..




**నిజాంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన ఫాజల్ శుక్రవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తుడు రేషన్ డీలర్ నీలం తిరుపతి,మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి బాబు, బత్తుల లింగం,కమ్మరి మనోహర్,వార్డు మెంబర్ రాజు,షబ్బీర్, షాదుల్,అజీమ్,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ (కె)లో బాకీ కార్డుల పంపిణీ..



**నిజాంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)**మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మోసపూరిత హామీలను బాకీ కార్డు ద్వారా గ్రామ ప్రజలకు అందించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చేంతవరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఎండగడతామన్నారు. గ్రామాలలో బీఆర్ఎస్ కు అపూర్వ స్పందన లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,సీనియర్ నాయకులు దయాకర్, మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి,సిద్ధ రాములు,మాజీ వార్డు మెంబర్ ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెలను అందించిన డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన పడమటి రాజు,రాణి,ల కుమార్తె రమ్య వివాహానికి శుక్రవారం లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ హాజరై పుస్తె మట్టెలను అందించడం జరిగింది.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్, లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజునాయక్,కిషన్ నాయక్, సురేష్ నాయక్,చిమ్మనమైన సత్యం,సుధా మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)**మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు,మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు,పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు,మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్,కు తరలించాలని తెలిపారు.ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని,మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి బ్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ రాజలింగుతో కలిసి అభివృద్ధి పనుల పురోగతి,పారిశుధ్యం, నర్సరీల నిర్వహణ త్రాగునీటి సరఫరా,రెండు పడక గదుల ఇండ్ల పథకం నిర్వహణపై సమీక్షించారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువలో యూనియన్ బ్యాంక్ సేవలు







## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)** ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ (ఎ.జి.ఎం.)రాధాకృష్ణ,లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి,శాఖ మేనేజర్ తలకోటి సంజీవ్,లతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు, బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పొదుపు బీమా పెన్షన్,పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు.శాఖ కార్యాలయం అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తద్వారా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల



**ధన్వాడ,అక్టోబర్24(సూర్యరేఖ)**ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో శుక్రవారం జిల్లా ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,నీరటి నర్సిములు నాయుడు ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో రూ.2.18 లక్షల చేప పిల్లలను చెరువులో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి నారాయణపేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు సదాశివరెడ్డి పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఆళ్లగడ్డ కాంత్ కుమార్,బ్రహ్మానందం ధన్వాడ మండల ప్రత్యేక అధికారిల చేతులమీదుగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్.సింధుజ తాహసిల్దార్ ధన్వాడ,వెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో ధన్వాడ జట్రం లక్ష్మయ్యగౌడ్ నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్,వర్ధన్ ఫీల్డ్ ఆఫీసర్,అనిల్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ గుండ్లకుంట నర్సింలు,ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాసరావు,ధన్వాడ సెక్రటరీ,సంద లక్ష్మయ్య, సంద బాల్ రాజు,గువ్వలపల్లి వెంకటరాములు టప్ప భాస్కర్,నీరటి అశోక్ కుమార్ నీరటి బాబా,ఎద్దుల రాఘవేందర్ పటేల్ రాములు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న వేముల చిన్న..



**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి జాగృతి నాయకులు ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గోపు సదానంద్, సీనియర్ ఉద్యమ నాయకులు వేముల చిన్న సంపత్ రావు,శివ, తదితరులు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు వేముల చిన్న మాట్లాడుతూ...ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో కొనసాగే పోరాటంలో తాము పాలుపంచుకుంటామని వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి అధ్యక్షురాలు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు.

## గోవుల స్మగ్లింగ్ పై నిగ్గు తేల్చాలి..

**రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలి..**

**హిందూ వాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్ గౌడ్**

**ధన్వాడ,అక్టోబర్24(సూర్యరేఖ)**తెలంగాణలో విచ్చలవిడిగా కొనసాగుతున్న గోవుల స్మగ్లింగ్ జంతువుల అక్రమ రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని హిందూ వాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్ గౌడ్ అన్నారు.రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలని కోరారు.బుధవారం ఘట్కేసర్ దగ్గర గోరక్షకుడుపై కాల్పులకు తెగబడిన ఇబ్రహీం అతడి ముఠాపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గో హంతకులు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలని ఆయన పోలీసులను సూచించారుసూచించారు.హిందువుల మనోభావాలను గాయ పరుస్తూ గోహత్యలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాల న్నారు.ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిపలికి..ఇబ్రహీం,అతని వెనకాల ఉన్న గ్యాంగ్ ను పట్టుకోవాలన్నారు.అదేవిధంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అత్యంత క్రూరంగా హత్య చేసిన సమయంలో స్పందించని మానవ హక్కులు,ఉగ్రవాదులకు తగురీతిలో జవాబు ఇచ్చినప్పుడు స్పందించడం అత్యంత దారుణమని ఆయన అన్నారు.నేరస్తులకు ప్రోత్సహం లభించేలా మానవ హక్కులు మాట్లాడడం చూస్తుంటే అంతకులకు ఆయుధాలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఉందని ఎద్దేవా చేశారు.పోలీసుల ప్రాణాలకు విలువ లేదా అని మానవ హక్కులను ఆయన ప్రశ్నించారు.నిజాంబాద్ నగరంలో ప్రమోద్ కానిస్టేబుల్ ను అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు మానవ హక్కులు ఎక్కడ వెళ్లాయి అని ఆయన ప్రశ్నించాడు.

## మేడ్చల్- మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ డీసీసీ రేస్ లో గడ్డం రవికుమార్



**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.తాను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నానని,తనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా విన్నవించారు. రవికుమార్ కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను ముఖ్యమంత్రికి వివరించారు.తనకు అవకాశం కల్పిస్తే మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వెల్లడించారు.సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని గడ్డం రవికుమార్ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,హబ్సిగూడ రెడ్డి సంఘం ప్రెసిడెంట్ గాయం శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం ఏర్పాటు చేయాలి..


**ఏబీవీపీ మరికల్ శాఖ**



**నారాయణపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెనూ ప్రకారమే మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని,పై అధికారులు ఎప్పటికప్పుడు విద్యార్థుల భోజనం పట్ల దృష్టి సాధించి విద్యార్థులకు ఎటువంటి హామీ జరగకుండా చూడాలని మరికల్ విద్యాధికారి ఎం.ఈ.ఓని కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కన్వీనర్ నరేష్,ఏబీవీపీ నాయకులు సూరీటీ. బన్నీ,యజ్ఞ భారత్,రాకేష్, చిన్నరాయుడు ప్రశాంత్,వసంత్ పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం..

**గుడిమల్కాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్.**




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)**గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కింగ్స్ క్లాసిక్ గార్డెన్ లో ఈనెల27న ఉదయం9గంటలకు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు గుడిమల్కాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ...చాలా మంది రక్తదాతల నుండి రక్తం సేకరించడం ద్వారా తలసీమియా రోగులకు రక్తం అందించాలన్న ఉద్దేశ్యంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేను అందరినీ అభ్యర్థిస్తున్నానాని అన్నారు.

## కాప్రా డివిజన్ గాంధీనగర్ కాలనీకి చెందిన సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీఆర్



**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)**కాప్రా డివిజన్ గాంధీనగర్ కాలనీ చెందిన కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ తల్లి భాగ్యమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,బాబు రావు,కొబారి నూరి నాగరాజ్,మల్లారెడ్డి,శ్రీహరి,శ్రీధర్ రెడ్డి,వినోద్,శివ పాల్గొన్నారు.

## బోరబండ డివిజన్ పరిధిలో గడప గడపకు ఎన్నికల ప్రచారం..

**మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్**



**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం బోరబండ డివిజన్ పరిధిలో దీపక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతూ పలు కాలనీలలో బూత్ నంబర్314 ఇంచార్జ్,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచార నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు అభిషేక్ నాయక్,నందకిషోర్, చందు,రవి నాచారం డివిజన్ కిసాన్ మోర్చా నాయకులు రాజిరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, క్రాంతి కుమార్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ లోని విజయపురి కాలనీలో మౌలానా ఇంట్లో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్రెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ డివిజన్లోని విజయపురికాలనీలో గురు వారం రాత్రి మౌలానా ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి.ఈ ఉత్సవాలకు రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డిని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల దేవిరెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,అన్వర్ పాషా,నాగూర్ పా షా అఫ్జల్ వాయిద్ బోడిగా మల్లేష్ గౌడ్ మోహన్, ప్రశాంత్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశోధనలో ఆవిష్కరణలకు ఆసక్తి చూపాలి





**విద్యార్థి స్థాయిలోనే మరింత లోతైన పరిశోధనలు చేయాలి..**
**వర్సిటీ సాధించిన విజయాలపై రూపొందించిన"క్రానికల్ ఆఫ్ ప్రోగ్రెస్",ఆల్బమ్,లను విడుదల చేసిన**
**వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజిరెడ్డి**



**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** ఫలితాలు ఎప్పటికప్పుడు రైతులకు అందేలా పేరెన్నిక కలిగిన జనరల్లలో పరిశోధన పత్రాలు ప్రచురించాలి,అలాగే విద్యార్థులే వర్సిటీ భవిష్యత్తుకు మూల స్తంభాలుగా ఎదగాలని"వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజిరెడ్డి పిలుపునిచ్చారు.విద్యార్థి స్థాయిలోనే మరింత లోతైన పరిశోధనలు చేపట్టేందుకు గాను దేశంలో పేరుపొందిన పరిశోధక సంస్థలతో కలిసి పనిచేసేందుకు విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.గత సంవత్సరంలో వైస్ ఛాన్సర్ నేతృత్వంలో జరిగిన పరిశోధన బోధన విస్తరణ రంగంలో సాధించిన విజయాలను వర్సిటీ డీన్ డాక్టర్ జె.చీనా నివేదించారు.ఈ సందర్భంగా సంవత్సరంలో వర్సిటీ సాధించిన విజయాలపై రూపొందించిన "క్రానికల్ ఆఫ్ ప్రోగ్రెస్" ఆల్బమ్,లను వైస్ ఛాన్సర్ విడుదల చేశారు ఈ కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ జె.చీనా రిజిస్టర్ డాక్టర్ భగవాన్,డాక్టర్ ఎం.రాజ శేఖర్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ ఎన్.శ్రీనివాసన్ కన్సల్టెంట్ డాక్టర్ కే.వీరాంజనేయులు డాక్టర్ వినోదిని అసోసియేట్ డీన్లు డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ సైదయ్య డాక్టర్ అనిత కుమారి పోతురాజు యాదయ్య చెంచు రామయ్య వీరన్న ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి





**ఉప్పల్ నియోజకవర్గం బిసి జేఏసీ ప్రతినిధుల డిమాండ్..**
**బిసి మహాధర్నాకు తరలివెళ్లిన ఉప్పల్ బీసీ జేఏసీ నేతలు..**

**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ చిరంజీవి ఆధ్వర్యంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనే డిమాండ్,తో శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాకు ఉప్పల్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఉప్పల్ బీసీ జేఏసీ కమిటీ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు దోబూచులాడుతున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చితే తప్ప అవి అమలులోకి రావడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో షేర్ చేసే తప్ప బీసీల రిజర్వేషన్ అమలు అయ్యే ప్రసక్తే లేదని ఆయన వెల్లడించారు.బీసీ మహాధర్నా విజయవంతమైందని,అన్ని పార్టీలకు కనువిప్పు కలగాలని మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ ప్రతినిధులు నిర్ధం భాస్కర్ గౌడ్ దేవసాని బాలచందర్,గడ్డం సాయికిరణ్ సత్యరాజ్ తెలంగాణ సంపత్ బి.నవీన్ జి.వెంకట్ నరసింహ సుమన్, నరేందర్ శంకర్,లతోపాటు పెద్ద ఎత్తున బీసీ జేఏసీ నేతలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం





**పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం..**
**వన్ టౌన్ సీఐ కె.శ్రీనివాసరావు**

**బెల్లంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా(పోలీస్ ఫ్లాగ్ డే)బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఈకార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిఐ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ...పోలీసు అమరవీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.పోలీస్ శాఖ ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని,ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతోందని అన్నారు.అలాగే విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు,వైర్లెస్ వ్యవస్థ వినియోగం,పోలీస్ లాకప్ విధానం,ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ,సీసీ కెమెరాల పర్యవేక్షణ,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలు, డయల్ వంద సేవలు రిసెప్షనిస్ట్ బాధ్యతలు, వేలిముద్రల ద్వారా నేరస్థుల గుర్తింపు వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు పోలీస్ శాఖ విధులను దగ్గరగా తెలుసుకోవడం ద్వారా సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఎంత ఉపయోగకరమో ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ఇన్స్పెక్టర్ జి.రాకేష్,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం







**కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్**
**ఈసం నారాయణ**

**మంచిర్యాల,అక్టోబర్24(సూర్యరేఖ)** దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమైనదని,కష్టపడి చదివి దేశ అభివృద్ధికి,సమాజ నిర్మాణానికి విద్యార్థులు ముఖ్య భాగస్వాములు కావాలని,సామాజిక చైతన్యానికి సంఘ సేవలో విద్యార్థి దశ నుంచే భాగస్వాములు చేయడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని వివేకవర్ధిని డిగ్రీ పీజీ కళాశాలలో మంచిర్యాల జిల్లా కన్వీనర్ డా.చంద్రమోహన్ గౌడ్ ఉదారి అధ్యక్షతన అదిలాబాద్ నిర్మల్ కొమురంభీం, ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాల ప్రోగ్రాం అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఈసం నారాయణ హాజరై మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే తోటి వారికి సహాయపడేలా జాతీయ సేవా పథకం కార్యక్రమం 1969లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు.ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్ష్యమని అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మన వల్ల పదిమందికి ప్రయోజనం ఉండేలా ప్రవర్తించడమే సామాజిక లక్ష్యం అని అన్నారు. పరస్పరం సహకారం పరోపకారం మంచిగా ప్రవర్తించడమే సంఘ సేవ అని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం కార్యక్రమంలో విద్యార్థులు తమ కళాశాల పరిధిలోని పలు గ్రామాలను దత్తత తీసుకొని స్వచ్ఛంద సేవా కార్యక్రమం నిర్వహించేలా ప్రోగ్రాం అధికారులు చొరవ చూపాలన్నారు.ప్రతి ఒక్కరు మైభారత్ పోర్టల్ లో వాలంటీర్స్ డేటా పొందుపరచాలని ఎన్ఎస్ఎస్ శబిరాలలో గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య సత్రాలపై ప్రజలకు వివరించాలన్నారు.స్వచ్ఛతతో పాటు మొక్కల పెంపకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసేలా విద్యార్థులతో ప్రోగ్రాం అధికారులు కార్యక్రమం రూపొందించాలన్నారు. సంపూర్ణ అక్షరాస్యత వయోజన విద్య జనాభా నియంత్రణ. అంటు వ్యాధులు,మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాలన్నారు.కోవిడ్ సమయంలో వాలంటీర్స్ అందించిన సేవలను కొనియాడారు. జిల్లాలోని ప్రతి గ్రామీణ స్థాయి వాలంటీర్స్ నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరం సహాస శిబిరాలకు సన్నద్ధం అయ్యేలా ప్రోత్సహించాలని జిల్లా కన్వీనర్ చంద్రమోహన్ సూచించారు.ప్రతి ప్రోగ్రాము అధికారి కూడా శిక్షణ పూర్తిచేసుకొని ప్రభుత్వం అందించే అవార్డులు పొందాలని డాక్టర్ నారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ తిరుపతి,నిర్మల్ కన్వీనర్ అర్చన ఆదిలాబాద్ కన్వీనర్ సత్యనారాయణ,ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్, మోహన్ శ్రీనివాస్ యూనివర్సిటీ సూపరిండెంట్ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ





**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు స్థానిక నేతలు భూమిపూజ నిర్వహించారు.మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం లబ్ధిదారులు గోళం సరిత, ముత్యాల వెంకట రాజమల్లు,లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా శుక్రవారం ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇండ్లు కట్టుకోలేని స్తోమత లేని గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణం అని చెప్పారు. సకాలం లో ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం దశలవారీగా రూ.5 లక్షల ఆర్థికసాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాచకొండ కమల్ మనోహర్రావు,ఎగుడ రాయమల్లు,పెద్దపల్లి చంద్రకళ, అసంపల్లి రాజయ్యు,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు రోడ్డెక్కితే హెల్మెట్ తప్పనిసరి..

**టోల్ గేట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్**



**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)** ద్విచక్ర వాహనదారులు రోడ్డెక్కితే తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని టోల్ గేట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ కోరారు.శుక్రవారం పట్టణంలోని కేకే 2టోల్ గేట్ ఆవరణలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనల అమలులో నిర్లక్ష్యం సహించరాదని,హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.హెల్మెట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగితే తలకు ఎలాంటి గాయాలు కాకుండా, స్వల్పగాయాల తో బయటపడవచ్చన్నారు.వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణాలు సాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రచార హెూరు..జూబ్లీహిల్స్ లో కారు జోరు

**ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి**



**జూబ్లీహిల్స్,అక్టోబర్24(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీలోనీ 294,295,296,పోలింగ్ బూత్ లలో మాజీ మంత్రి,శాసన సభ్యులు పి.సబితా ఇంద్రా రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్,ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎల్లారెడ్డిగూడ నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయడం జరుగుతుంది ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత వాల్ స్టిక్కర్లను అంటిస్తు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విస్తృతం గా ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు ఎద్దుల కొండల్ రెడ్డి,మాస శేఖర్,కోకొండ జగన్,చీర్యాల శ్రీనివాస్, శ్యాం, బంటి, ఎల్లారెడ్డిగూడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ పోటీలు..



**మందమర్రి,అక్టోబర్24(సూర్యరేఖ)** సింగరేణి 61వ వార్షిక క్రీడాల్లో భాగంగా శుక్రవారం స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవుట్ డోర్ హాకీ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఏరియా సీనియర్ పిఓ,క్రీడల గౌరవ కార్యదర్శి ఎం.కార్తీక్,గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్,కేకే 5గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్,లు పాల్గొని క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు,కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి,సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారన్నారు.సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను,క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి సైతం తోడ్పడతాయని తెలిపారు.ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు.ఈ పోటీల్లో కేకే గ్రూప్ విజేతలుగా నిలువగా కాసీపేట శాంతిఖని గ్రూప్స్ రన్నర్స్ గా నిలిచాయి.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ,జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి నివారణకు తగు చర్యలు తీసుకోవాలి





**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**నారాయణ పేట,అక్టోబర్24(సూర్యరేఖ)** క్యాన్సర్ వ్యాధి నివారణకు తగు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ శుక్రవారం ఉదయం కోస్గి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రారంభించారు.ఉదయం9గంటలకు ప్రారంభం అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్,మహిళలకు పీఏపీ స్మెర్,క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్,మామో గ్రఫీ అల్ట్రాసౌండ్ మెడ,అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ,డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహింస్తరన్నారు.క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయంచేయవచ్చని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు.ఎలాంటి లక్షణాలు కనిపించక పోయినా క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి ఈస్క్రీనింగ్ దోహదపడుతుందని ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా వారిలో 220మహి ళలు,106మంది పురుషులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇస్ట్యూట్ డాక్టర్లు, సిబ్బంది డాక్టర్ మల్లికార్జున్ డాక్టర్ జయచం ద్రమోహన్ డిఎం హెచ్ఓ డాక్టర్ అనుదీప్ తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్ ఆయా సబసెంటర్ల వైద్యులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షకులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు






**అక్రమ గోవధశాలలను వెంటనే మూసివేయాలి..**
**గోసంరక్షకుల కోసం ప్రత్యేక చట్టం తేవాలి..**
**పేట జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్,**
**బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన..**

**నారాయణ పేట,అక్టోబర్24(సూర్యరేఖ)** గోసంరక్షకులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ హెచ్చరించారు.మేడ్చల్ జిల్లా పోచారంకు చెందిన గోరక్ష క్ ప్రశాంత్ సింగ్ పై అలియాస్ (సోనూసింగ్)పై కొంతమంది పశువుల వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా చంపేందుకు కుట్రలో భాగంగా యానంపేట సమీపంలోని ఓనిర్మానుష్య వెంచర్ లోకి తీసుకువెళ్లి ప్రశాంత్ సింగ్ పై దుండగులు కాల్పులు జరపడాన్ని నారాయణపేట విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గోసంరక్షకుని పై తుపాకీతో కాల్పులు జరిపిన వ్యక్తికి మొదట తుపాకీ ఎక్కడి నుంచి వచ్చింది అనే దానిపై దర్యాప్తు చేయా లన్నారు. హిందూ మనోభావాలు దెబ్బ తీసేలా ఎవరు కుట్రలు చేసిన సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా కొనసాగుతున్న గోవదశాలలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ గోరవాణాను అడ్డుకోవాలన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా పోలీస్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మురళి భట్టడ్, కడుదాస్ ప్రవీణ్,వడ్ల శ్రావణ్ అనంత్ రెడ్డి, ఎలక్ట్రిసిషియన్ సందీప్ ఉమా వరలక్ష్మీ భీమేష్ వెంకోబా రవి వెంకటప్ప వెంకటేష్,చరణ్, సురేష్ అనిల్ ఎం.ఆకాష్ సాగర్ శివ మూర్తి విజయ్,కిషోర్,అవుటి భరత్ శీను అరవింద్ చక్రి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఛాలెంజర్ కప్‌లో మెరిసిన మాస్టర్ షోటోకాన్ కరాటే డూఇండియా విద్యార్థులు

**బహుమతులు ప్రధానం చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.కే.రాజ్ కుమార్ రెడ్డి**



**నారాయణపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయం కాశీనాథేశ్వర కాలనీ శాసన్ పల్లి రోడ్‌లో జాతీయస్థాయి“22వ ఛాలెంజర్ కప్ 2025”కరాటే పోటీ విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.కే.రాజ్ కుమార్ రెడ్డి విజేత విద్యార్థులకు మెడల్స్ బహుకరించి అభినందించారు.మాస్టర్ షోటో కాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల్లో స్రవంతి, బృంధా,మహేశ్వరి,అభిరామ్ బంగారు పతకాలు గెలుచుకోగా,బవే ష్ రజత పతకం,కార్తీక్ కాంస్య పతకం సాధించి తమ కోచ్‌లకు,తల్లిదండ్రులకు గర్వకారణమయ్యారు.ఈ విజయానికి మార్గదర్శకులుగా కేశవ్ మాస్టర్ (కరాటే అకాడమీ), అశోక్ మాస్టర్ (నారాయణ పేట)కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా డా.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. “క్రీడలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తాయి. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ఫౌండేషన్ గర్వ కారణం” అని తెలిపారు.ఈకార్యక్రమంలో బాల్‌రాజ్, అశోక్ మహేష్ వంటి సీనియర్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మకూన్స్ ప్రీస్కూల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్,అక్టోబర్24(సూర్యరేఖ)** ఉప్పల్‌లోని పద్మావతి కాలనీలో మకూన్స్ ప్రీస్కూల్‌ని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు మకూన్స్ ప్రీస్కూల్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ రవిశంకర్,భాగ్యలక్ష్మి దంపతులు,సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,గూడూరి నరసింహారెడ్డి,కృష్ణ, బుచ్చిరెడ్డి,విజయ్ రాములు విక్రమ్,శుభరెడ్డి, నరసింహాచారి,బజార్ నవీన్ గౌడ్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు కపాస్ కిసాన్ పై అవగాహన..




**ధన్వాడ,అక్టోబర్24(సూర్యరేఖ)** ధన్వాడ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి అధికారులు అవగాహన కల్పించడం జరిగింది.రైతులు కపాస్ కిసాన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునే విధానం గురించి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ఫోన్ నెంబర్ అప్డేషన్ గురించి చెప్పడం జరిగింది.పత్తి పంట వేసిన ప్రతి రైతు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని,పత్తి రైతులు వారి ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నెంబర్ ను సంబంధిత ఏఈఓని సంప్రదించి సరిచూసుకోవాలి,రైతు మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే యాప్ లో ఓటిపి రాదు,కావున రైతులు మీ మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)వద్ద మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేయించుకోవాలని అధికారులు సూచించారు.పత్తి రైతులు సీసీఐద్వారా పత్తిని మిల్లుల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని దిశ నిర్దేశం చేశారు.ఈ అవగాహన కార్యక్రమాలలో మండల స్పెషల్ ఆఫీసర్,ఎంపీడీవో తహసిల్దార్ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు పంచాయతీ సెక్రటరీలు జిపిఓలు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## తప్పుడు సమాచారం ఆధారంగా మెమో జారీ చేయడం అన్యాయం..



**మహమ్మద్ రాజమ్మద్.**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్24(సూర్యరేఖ)** విద్యార్థుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని,హాస్టల్ నిర్వహణలో ఎల్లప్పుడూ ఎలాంటి పొరపాటు జరుగకుండా శ్రద్ధ వహిస్తు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని అసిఫ్నగర్ బాయ్స్1గురుకుల పాఠశాలలో డెప్యూటీ వార్డెన్,సీనియర్ అసిస్టెంట్గా గత ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నానాని,తప్పుడు సమాచారం ఆధారంగా తనకు మెమో జారీ చేయడం అన్యాయమని మహమ్మద్ రాజమ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహమ్మద్ రాజమ్మద్ మాట్లాడుతూ...తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పరిధిలోని అసిఫ్నగర్ బాయ్స్1గురుకుల పాఠశాలను హాస్టల్ మేనేజ్మెంట్ అసిస్టెంట్ సెక్రటరీ ముమ్మద్ అబ్దుల్ ఖయూమ్,ప్రొక్యూర్మెంట్ సెక్షన్ మహమ్మద్ ముస్తఫా లు పాఠశాలలో తనిఖీ చేశారని,వీరిద్దరూ ఇటీవలే రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి ట్రాన్స్ఫర్ అయి వచ్చినవారన్నారు.వీరికి హాస్టల్ మేనేజ్మెంట్,గురుకుల పరిపాలనలో అనుభవం లేకపోవడం వల్ల పరిస్థితులపై సరైన అవగాహన లేకుండా అనవసర విమర్శలు చేశారని మహమ్మద్ రాజమ్మద్ ఆవేదన వ్యక్తం చేసారు.గత నాలుగు నెలలుగా (జూన్ 2025నుండి)మా పాఠశాల డైట్ బిల్లులు,కాంటింజెంట్ బిల్లులు విడుదల కాకపోయినా,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే నిబద్ధతతో సప్లయర్లతో మాట్లాడి కూరగాయలు,సరఫరాను సర్దుబాటు చేసుకుంటూ,నాణ్యమైన ఆహారం తయారు చేసి అందించడం నిరంతరాయంగా కొనసాగిస్తున్నాం అన్నారు. శుక్రవారం తనిఖీ సమయంలో అరటి పండ్లు,ఆలు,కూరగాయలు అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ,చిన్నచిన్న అంశాలను కారణంగా చూపించి అన్యాయ వ్యాఖ్యలు చేయడం విచారకరం అన్నారు.రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ సయ్యద్ తాజుద్దీన్ ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండా,తప్పుడు సమాచారం ఆధారంగా అన్యాయంగా తనకు మెమో జారీ చేయడం మాకు తీవ్ర మనోవేదన కలిగించిందని,గురుకుల పాఠశాలలలో విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిపై ఇలాంటి తప్పు అర్థాలు చేసుకొని చర్యలు తీసుకోవడం మానసికంగా దెబ్బతీస్తుందన్నారు.ఈ విషయంపై తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపి,తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని వినమ్రంగా మనవి చేస్తున్నామని మహమ్మద్ రాజమ్మద్ తెలిపారు.

# సింగారం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు





**నారాయణపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సింగారం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మీపతిగౌడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ... న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు.ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు,పేదవాళ్ళు అని తేడా లేదు,పేదరిక నిర్ములనా,సంక్షేమ పథకాలు సామాజిక భద్రతా ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు ఉచిత న్యాయాన్ని పొందవచ్చుఅన్నారు.చిన్న పిల్లలకు18 సంవత్సరాలు నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు.అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన ముఖ్యంగా,సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు,బాల్యవివాహాలు,బాల కార్మిక చట్టాలు,తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పన్నారు.తల్లితండ్రుల నిర్వహణ,స్త్రీ,పురుష ఆధిక్యత,మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని,నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్త పరచుకొని తమను తాను కాపాడుకోవాలని తెలిపారు.వరకట్న వేదింపులు,సఖి సెంటర్,వోల్డ్‌గే హెూమ్,గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన న్యాయపరమైన రక్షణ చట్టపరమైన అవగాహన,ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి,అమలు వంటివి న్యాయ సేవాసంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి,న్యాయ సలహాల కోసం15 100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మి పతిగౌడ్, ఆర్.దినకర్ (ఎం.ఏ.ఓ) ,కే.అనిల్ కుమార్, (ఏ.ఈ.ఓ) కే.విజయ్ కుమార్ (జి.పీ.ఓ)పోలీస్ అధికారులు పీ.బాలస్వామి పి.నర్సిహులు పార లీగల్ వాలంటీర్ రూపిక,కే. యాదమ్మ,షాలిని,గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# మోడల్ సోలార్ విలేజ్ గా మరికల్ ఎంపిక





**నారాయణపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** సూర్యఘర్,ముఫ్త్ బిజిలి యోజన(పిఎంఎస్ జిఎం బివై)పథకం కింద మోడల్ సోలార్ విలేజ్ గా నారాయణపేట జిల్లాలోని మరికల్ ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు.మోడల్ సోలార్ విలేజ్ –పీఎం ఎస్ జిఎం బివై - మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగింది.ఈ సమావేశంలో మరికల్ ను మోడల్ సోలార్ విలేజ్‌గ ఎంపిక చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ పథకం దేశంలోని ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని మార్గదర్శకాల ప్రకారం,ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగిన రెవెన్యూ గ్రామం(తాజా జనాభా లెక్కల ప్రకారం) అయి ఉండాలన్నారు. నారాయణపేట జిల్లాలో,ఎంఎన్ ఆర్ఇ మార్గదర్శకాల ప్రకారం 5000 కంటే ఎక్కువ జనాభా ఉన్న జిల్లాలోని 9గ్రామాలు పోటీకి అర్హత పొందగా,పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో మొత్తం పంపిణీ చేయబడిన సౌర సామర్థ్యాన్ని అంచన వేసి,అన్ని అభ్యర్థుల గ్రామాలలో మరికల్ గ్రామం మండలం దాని సరిహద్దులలో గరిష్టంగా పంపిణీ చేయబడిన సౌరసామర్థ్యాన్ని సాధించడంతో జిల్లాలోని మోడల్ సోలార్ గ్రామం కింద మరికల్ ఎంపిక చేయబడిందని కలెక్టర్ వెల్లడించారు. మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ కింద ఎంపిక చేయబడిన మరికల్ గ్రామం మండలాన్ని డిఎం/టీజిఆర్ ఇడిసిఓ,ఎస్ఈ/టిజిఎస్ పిడిసిఎల్ తనిఖీ చేయాలని,మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ మార్గదర్శకాల ప్రకారం గ్రామాన్ని సౌరశక్తితో కూడిన గ్రామంగా మార్చడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్)ను తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డిపిఆర్ ఆమోదం పొందిన ఒక సంవత్సరం లోపు ప్రాజెక్టులు పూర్తిగా అమలు అయ్యేలా చూసుకోవడానికి జిల్లా స్థాయి కమిటీ క్రమం తప్పకుండా డిపిఆర్ అమలును పర్యవేక్షిస్తుందనీ ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్,ఎల్ డిఎం.విజయ్ కుమార్,రెడ్ కోడీ ఎం.మనోహర్ రెడ్డి,ట్రాన్స్ కోడి.ఈ. నరసింహరెడ్డి,డిపిఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

**శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్**

**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)**ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ రజక బస్తీలో శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో బస్తీబాట నిర్వహించారు. శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ బస్తీలో విస్తృతంగా పర్యటించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు.గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు అస్తవస్తం అవుతున్నారని స్థానికులు దృష్టికి రజక బస్తీ ప్రజలు తీసుకువచ్చారు.డ్రైనేజీ పొంగిపొర్లతూ రోడ్లు బస్తీలోకి మురుగునీరు వస్తుందని,దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని పెండ్యాల సాయి మాలిక్ కు మొరపెట్టుకు న్నారు.ఆయన వెంటనే సమస్యను స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తీసుకెళ్లారు.ఎమ్మెల్యే,వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి మురుగునీరు సమస్యను పరిష్కరించారు. రజక బస్తీ ప్రజలు పెండ్యాల




సాయి మాలిక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పెండ్యాల సాయిమాలిక్ మాట్లాడు



తూ...ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామన్నారు.ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడ్డా వాటిని తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అధికారులు ప్రజాప్రతినిధు లతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.బస్తీ బాట నిర్వహిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## బతుకమ్మ కుంటగా చింతకుంట..

**చింతకుంటను పరిశీలించిన హైడ్రా అధికారులు..**



**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ కాంతారెడ్డినగర్ లోని చింతకుంటను మరో బతుకమ్మ కుంటగా అభివృద్ధి చేయాలని స్థానికులు హైడ్రా అధికారులను కోరారు. హైడ్రా అధికారులు శుక్రవారం సాయంత్రం చింతకుంట పరిస్థితిని వాకర్స్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వాకర్స్ తోపాటు సామాజిక కార్యకర్త మేడం మధుసూదన్ చింతకుంట తోపాటు అక్కడి పార్కు పరిస్థితిని హైడ్రా ఇన్స్పెక్టర్ మల్లేష్,డిఆర్ఎఫ్ ఇంచార్జ్ జమీల్ కు పరిస్థితిని వివరించారు.హైడ్రా ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ బ్రముక్దౌలా,అంబర్ పేట బతుకమ్మ కుంటను అభివృద్ధి చేసిన తీరులో చింతకుంటను కూడా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు.ఈ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లి తగిన రీతిలో సహకరిస్తామని అధికారులు ప్రకటించారు. స్థానికులు ముందుకు రావాలని సూచించారు. మరోవైపు జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ చింతకుంటలోకి మురికి నీటి ప్రవాహాన్ని పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సైబర్ వలలో చిక్కి యువకుడు విలవిల..

**పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో టోకరా..**
**సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**
**ఎస్ఐ శివనీతి రాజశేఖర్**






**మందమర్రి,అక్టోబర్ 24(సూర్యరేఖ)** ఆన్‌లైన్,సాంకేతికతను ఆధారంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పెట్రేగుతూ అమాయకులు మహిళలు, టెక్నాలజీపై అవగాహన లేని వారిని,డబ్బు అత్యవసరం ఉన్న వారిని టార్గెట్‌గా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నా రు. లింకులు పంపడం, పెట్టుబడి పెడితే తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బులు వస్తాయని సైబర్ క్రిమినల్స్ ప్రకటనలను చూసి చదువుకున్న వారు సైతం అత్యాశకు పోయి మోసపోతున్నారు. నిరక్ష్యరాస్యులే కాదు విద్యావంతులు సైతం ఈ మోసాలకు బలవుతున్నారు. ఇదే కోవలో పట్టణంలోని మొదటి జోన్ కి చెందిన యువకుడు పార్ట్ టైమ్ ఉద్యోగం పేరిట సైబర్ వాళ్ళో చిక్కి ఆన్ లైన్ మోసానికి గురైన ఘటన శుక్రవారం వెలుగు చూసింది.పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... 'గూగుల్ రివ్యూ మేనేజ్‌మెంట్' సంస్థలో ఉద్యోగం పేరుతో వచ్చిన వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి సులభంగా డబ్బు సంపాదించవచ్చనే దురాశతో సదరు యువకుడు రూ.48,500 నష్ట పోయారన్నారు.ఈ సంఘటనలో సైబర్ నేరగాళ్లు ముందుగా చిన్న టాస్కలు పూర్తి చేయించి,రూ.200 వంటి స్వల్ప మొత్తాన్ని జీతంగా చెల్లించి ఆ తరువాత,ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి,ఇది 'చివరి ఆర్డర్' అని చెప్పి,బాధితుడిని పలు దఫాలుగా వారి ఖాతాలకు డబ్బు పంపమని ఒత్తిడి చేయగా పలు దఫాలుగా రూ.48,500 చెల్లించి నష్ట పోయారన్నారు.ఇటువంటి మోసపూరిత సైబర్ వలలో ఎవరూ చిక్కుకోవద్దని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్‌లైన్, పార్ట్‌టైమ్,జాబ్ ఆఫర్లను అస్సలు నమ్మవద్దని సూచించారు.అలాగే,బ్యాంక్ వివరాలు,ఓటీపీ, ఏటీఎం పిన్ లేదా ఇతర వ్యక్తి గత సమాచారాన్ని ఫోన్,మెసేజ్‌ల ద్వారా గానీ ఎవరికీ తెలుపొద్దని కోరారు.అనుమానాస్పద లింక్‌లు,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్‌కు స్పందించడం ద్వారా సైబర్ నేరగాళ్లకు అవకాశమివ్వకుండా జాగ్రత్త పడాలని,ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లయితే,ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే జాతీయ టోల్-ఫ్రీ నంబర్ 1930కు డయల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని,లేని పక్షంలో పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని,వర్క్ ఫ్రమ్ హెూం,పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల్లో బాధితులు ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు,గృహిణులు ఉంటున్నారని, గుర్తుతెలియని ఉద్యోగ ఆఫర్‌లు,ముఖ్యంగా ముందస్తు డబ్బు అడిగినవి ఎప్పుడు నమ్మవద్దని ఎస్సై సూచించారు.

# మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి





**స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా ఎదగాలి..**
**మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం:**
**ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్24(సూర్యరేఖ)** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్,లను ఆరాంఘర్,కాటేదాన్ చౌరస్తాలలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మహిళా సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మహిళ శక్తి పథకం ద్వారా ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.బస్సులో ఉచిత ప్రయాణం మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,ఐకేపీ కేంద్రాల నిర్వహణ,ఏకరూప దుస్తులు కుట్టడం,మహిళా శక్తి క్యాంటీన్లు,సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుతో ప్రభుత్వం మహిళలకు ఆలంభనగా ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.సమాజం సమగ్ర అభివృద్ధి చెందాలంటే ముందుగా మహిళా అభివృద్ధి జరగాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని,నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.మహిళలను పారిశ్రామికవేత్త లుగా ఎదగాలని వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం



అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిని స్వాతి నాయకులు ధనుంజయ, సరికొండ వెంకటేష్ పడమటి శ్రీధర్ రెడ్డి,మాడురి ప్రభాకర్ రెడ్డి మసున వెంకటేష్,కాశిగారి యాదగిరి, బొల్ల వెంకటేష్,ఘట్టయ్య,బాస శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, బాబురావు ఓం ప్రకాష్,శ్రీనివాస్ రెడ్డి,అనిల్ జగదీష్, శ్రీనివాస్ రాము శేఖర్,ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు లేని గ్రామాలుగా మార్చాలి






**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**

**నారాయణపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలోని గ్రామాలను బాల్య వివాహ రహితంగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,అన్ని లైన్ శాఖలతో కన్వర్జెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెవిన్యూ పంచాయతీరాజ్ పోలీసు శాఖతో పాటు మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ పరిధిలోని ఐసిడిఎస్ ఐసిపిఎస్ డిహెచ్ఈడబ్ల్యూ, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల ఉద్యోగులు సిబ్బంది, అందరూ సమన్వయంతో పనిచేసి,జిల్లాలో బాల్య వివాహాల ను పూర్తిగా నివారించాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలోని మద్దూరు దామరగిద్ద ధన్వాడ మరికల్, ఊట్కూర్ మక్తల్ మాగనూరు,కృష్ణా మండలాల్లో నమోదైన బాల్యవివాహాల కేసుల వివరాలను ఆయామండలాల అంగన్ వాడీసూపర్ వైర్లను అడిగి,ప్రస్తుతం ఆయా కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకరిద్దరు సూపర్ వైజర్లు తమ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పూర్తిగా చెప్పక పోవడంపై కలెక్టర్ అసహనంవ్యక్తం చేశారు.సమావేశాలకు వచ్చేటప్పుడు అన్ని వివరాలతో రావాలని,ఏదో కాలక్షేపానికి వచ్చినట్టు వస్తే ఎలా అని నిలదీశారు.కొన్ని మండలాలలో ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేయక పోవడంపై ఆయా పోలీసు అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. సూపర్ వైజర్లు సరైన సమాచారం ఇవ్వకుండా సరైనపేర్లు రాయకుండా ఫిర్యాదు చేస్తున్నారని అన్ని వివరాలతో ఫిర్యాదు చేయాలని సూచిస్తే మళ్ళీ పోలీసు స్టేషన్ కు రావడంలేదని ఒకరిద్దరు పో లీసు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యతఅని, ఏదో ఒక శాఖ అధికారులు పని చేస్తే సరిపోదని,లైన్ డిపార్ట్ మెంట్ అధికారులందరూ కలిసి పని చేస్తేనే సాధ్యం అవుతుందని ఆమె సూచించారు. బాల్య వివాహాల పై మండల స్థాయిలో పోలీసు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుతో పాటు జిల్లా కేంద్రంలో ఉండే డీఎస్పీ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూపర్ వైజర్లకు సూచించారు.కాగా అంతకుముందు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ... గ్రామ,మండల సాయి కమిటీలు తమ తమ పరిధిలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 27 నుంచి 30 వరకు అన్ని మండల కేంద్రాల్లో మండల స్థాయి సమావేశాలు ఏర్పాటుచేసి ఆయా సమావేశాల్లో పూజారులు సప్లయర్స్,ఫంక్షన్ హాల్ యజమానులు,ఫోటో గ్రాఫర్ లు,సౌండ్ సిస్టమ్ వాళ్ళను పాల్గొనేలా చేయాలన్నారు.బాల్య వివాహాలను చేసినా,ప్రోత్సహించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయా సమావేశాల్లో వారికి తెలియజేయాలని ఆయన చెప్పారు.అలాగే ఈనెల28 నుంచి30 వరకు అన్ని గ్రామాలలో గ్రామ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు.డీడబ్ల్యూ ఓశాఖ తరపున విసృతంగాకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో గుర్తించిన కొన్ని హాట్ స్పాట్ లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ...జిల్లాలోని పోలీసు స్టేషన్ ల వారీగా గత 2023 నుంచి 2025 వరకు నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలు వాటి పురోగతిని క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ ఆర్డివో రామచంద్రనాయక్ డిసిపివో కరిష్మా,అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపీడీలు అంగన్ వాడీ సూపర్ వైజర్లు,ఐసిపిఎస్,చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీకి సకాలంలో ఏబి నెగిటివ్ రక్తాన్ని అందజేసిన

**కానిస్టేబుల్ ముకుందం శేఖర్**
**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**కామారెడ్డి,అక్టోబర్24(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మానస గర్భిణీస్త్రీకి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో కానిస్టేబుల్ ముకుందం శేఖర్ విధులు నిర్వహిస్తున్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించి సకాలంలో ఏపీ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...ఏబీ నెగిటివ్ రక్తం చాలా తక్కువ మందిలో మాత్రమే ఉంటుందని,ఈ రక్తం కావలసి వచ్చినప్పుడు సకాలంలో దొరకక ఎంతో మంది ప్రాణాలను కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని గర్భిణీ స్త్రీ ప్రాణాల ను కాపాడడం కోసం ముందు కు వచ్చిన కానిస్టేబుల్ ముకుందం శేఖర్ కు అభినందనలు తెలియజేశారు. రక్త దాతలు మానవత్వానికి ప్రతీకలని ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించ కుండా ఎంతోమంది రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు.



## గోవుల స్మగ్లింగ్ పై నిగ్గు తేల్చాలి..

**రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలి..**
**హిందూ వాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్ గౌడ్**

**ధన్వాడ,అక్టోబర్24(సూర్యరేఖ)** తెలంగాణలో విచ్చలవిడిగా కొనసాగుతున్న గోవుల స్మగ్లింగ్ జంతువుల అక్రమ రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని హిందూ వాహిని జిల్లా సంయోజక్ సుదర్శన్ గౌడ్ అన్నారు.రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలని కోరారు.బుధవారం ఘట్కేసర్ దగ్గర గోరక్షకుడుపై కాల్పులకు తెగబడిన ఇబ్రహీం అతడి ముఠాపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గో హంతకులు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలని ఆయన పోలీసులను సూచించారుసూచించారు.హిందువుల మనోభావాలను గాయపరుస్తూ గోహత్యలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు.ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిపలికి.. ఇబ్రహీం,అతని వెనకాల ఉన్న గ్యాంగ్ ను పట్టుకోవాలన్నారు.అదేవిధంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అత్యంత క్రూరంగా హత్య చేసిన సమయంలో స్పందించని మానవ హక్కులు,ఉగ్రవాదులకు తగురీతిలో జవాబు ఇచ్చినప్పుడు స్పందించడం అత్యంత దారుణమని ఆయన అన్నారు.నేరస్తులకు ప్రోత్సహం లభించేలా మానవ హక్కులు మాట్లాడడం చూస్తుంటే అంతకులకు ఆయుధాలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఉందని ఎద్దేవా చేశారు.పోలీసుల ప్రాణాలకు విలువ లేదా అని మానవ హక్కులను ఆయన ప్రశ్నించారు.నిజాంబాద్ నగరంలో ప్రమోద్ కానిస్టేబుల్ ను అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు మానవ హక్కులు ఎక్కడ వెళ్లాయి అని ఆయన ప్రశ్నించాడు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.



**నస్పూర్,అక్టోబర్24(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబం లోని ఆడపడుచులకు పెళ్లి ఖర్చుల కోసం ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు నస్పూర్ తహసిల్దార్ శ్రీనివాస్ అందజేశారు.స్థానిక నర్సయ్య భవన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 48 చెక్,లను పంపిణీ చేయడం జరిగిందని అందులో బీసీ33,ఎస్సీ 7, ముస్లిం మైనారిటీ 7,ఎస్టి1 లబ్ధిదారులు ఉన్నారని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ చందర్,జిపిఓలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో కొవ్వొత్తుల ర్యాలీ..





**రామాయంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు,పట్టణ పోలీసు సిబ్బంది కలిసి రామాయంపేట పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన రహదారి గుండా సిద్దిపేట చౌరస్తాలోని వివేకానంద విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.అనంతరం వివేకానంద విగ్రహం వద్ద విద్యార్థులు పోలీసులు కొవ్వొత్తులు వెలిగించి,పోలీసు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేసి,అమరవీరులకు సెల్యూట్ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై బాలరాజ్ మాట్లాడుతూ... సమాజ శాంతి భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేమన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు.నేటి యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వ్యసనం,సామాజిక అసాంఘిక కార్యకలా పాలకు వ్యతిరేకంగా పోలీసులు తమ కర్తవ్యబద్ధతతో కృషి చేస్తున్నారన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ సర్జరీపై స్పందించిన జాన్వీ

అందం కోసం హీరో, హీరోయిన్లే కాకుండా సాధారణంగా ప్రజలు కూడా పలు ప్రయత్నాలు చేస్తున్నారు. బ్యూటీ పార్లర్స్‌కు వెళ్లడం పలు విధాల ప్రయత్నాలు చేస్తూ అందంగా మారిపోతున్నారు. ఇక హీరోయిన్ల విషయానికొస్తే.. ఇండస్ట్రీలో రాణించేందుకు ఎంతకైనా తెలగించేస్తారు. కొందరు గ్లామన్ డోస్‌తో పాపులారిటీ దక్కించుకుంటే.. మరికొందరు మాత్రం తమ అందంతోనే మంత్రముగ్దులను చేస్తుంటారు. ఇంకా కొందరైతే.. ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుని తమ బాడీలో సరిగ్గా లేని భాగాన్ని సరి చేసుకుంటుంటారు. ఇలా సినిమా ఇండస్ట్రీలో ఎంతోమంది ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారు. ఇక అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా వచ్చిన జాన్వీ కపూర్ కూడా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, జాన్వీ కపూర్ 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో పాల్గొని క్లారిటీ ఇచ్చింది. "నా ప్రతి నిర్ణయం వెనుక మా అమ్మ సలహా ఉంది. ఆమె అనుభవం వల్ల నేను తప్పులు చేయకుండా ఉంటున్నాను. యువతులు సోషల్ మీడియాలో చూసిన దాన్ని బ్లైండ్‌గా ఫాలో అవ్వకూడదు. ఎవరో చేసినట్లు మనం సర్జరీ చేయించుకోవాలని అనుకోవడం ప్రమాదకరం. అందుకే పారదర్శకత చాలా ముఖ్యం. ఎవరో డాక్టర్‌లుగా నటిస్తూ, ఒక నటికి చేసిన సర్జరీల లిస్ట్ చూపిస్తూ వీడియోలు చేస్తారు. అలా నా ఫోటో పెట్టి బఫెలో ప్లాస్టీ చేసుకుందట అని చెప్పారు. అది చూసిన నేను షాక్ అయ్యా. అలాంటి తప్పుడు సమాచారం విని ఎవరైనా యువతి ప్రయత్నించి ఏదైనా తప్పు జరిగితే, అది భయంకరమైన విషయం యువతులు తమ శరీరాన్ని ప్రేమించాలి. మనం మనల్ని అంగీకరించడం సిగ్గు కాదు. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు మన మనసును ప్రభావితం చేయొద్దు.



## సుమ తనయుడి కొత్త సినిమా.. క్రేజీ సాంగ్ వచ్చేసింది

యాంకర్ సుమ తనయుడు రోషన్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'మోగ్లీ' ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. బబుల్‌గమ్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రోషన్.. ప్రస్తుతం సందీప్ రాజ్‌తో జతకట్టారు. ఈ చిత్రంలో రోషన్ సరసన సాక్షి మడోల్కర్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ మూవీ నుంచి లవ్ అండ్ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సయ్యారే అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. కాల భైరవ, ఐశ్వర్య దరూరి ఆలపించారు. ఈ సినిమాకు కాల భైరవ సంగీతమందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫారెస్ట్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు కీలక పాత్రలు పోషించారు. కాగా.. మోగ్లీ డిసెంబర్ 12న థియేటర్లలో సందడి చేయనుంది.

### 'జటాధర' లోని జో లాలీ జో సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు తన తదుపరి చిత్రం 'జటాధర' తో ప్రేక్షకులను అలరించడానికి సన్నద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హాను ముఖ్యమైన పాత్రలో నటించారు.వెంకట్ కల్యాణ్ మరియు అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం తెలుగు మరియు హిందీలో నవంబర్ 7న విడుదల కానుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్ ఈ సినిమాలోని జో లాలీ జో సాంగ్ ప్రోమోని విడుదల చేసారు. అక్టోబర్ 24న ఈ ఫుల్ లిరికల్ సాంగ్ ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ ప్రాజెక్టును ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రెర్నా అరోరా, శివన్ నారంగ్ మరియు నిఖిల్ నంద భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శిల్ప షిరోడ్కర్, రవి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ఒక ఫాంటసీ సూపర్‌నేచురల్ థ్రిల్లర్‌గా ప్రచారం చేయబడింది. శివన్ నారంగ్, ప్రేరణ అరోరా, నిఖిల్ నందా మరియు ఉజ్వల్ ఆనంద్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీ మ్యూజిక్ కంపెనీ సౌండ్‌ట్రాక్ ఉంది.






## పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మహేష్ బాబు కాంబోలో మల్టీ స్టారర్?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ షెడ్యూల్ ఇప్పుడు చాలా బిజీగా ఉంది. డైరెక్టర్ మారుతీ దర్శకత్వంలో రాజాసాబ్ అనే సినిమా చేస్తుండగా, ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే, హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వస్తున్న ఫౌజీ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరికొన్ని రోజుల్లో ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న స్పిరిట్ మూవీ కూడా షూటింగ్ ప్రారంభం కానుంది. వీటి తర్వాత కల్కి సీక్వెల్, సలార్ సీక్వెల్ చిత్రాలు చేయనున్నాడు. ఇక అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు కావడంతో ఫ్యాన్స్, సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. డార్లింగ్ మూవీస్ నుంచి పలు అప్డేట్స్ రాగా, అవి అభిమానులకు సంతోషాన్ని కలిగించాయి. ఈ క్రమంలో, సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రభాస్ సినిమా ప్రస్తావన కూడా వచ్చింది. దివంగత నటుడు కృష్ణంరాజు.. మహేష్%-%ప్రభాస్ కాంబోలో ఒక క్రేజీ మల్టీస్టారర్ సినిమాను చేయాలనుకున్నారట. ఆ సమయంలో డైరెక్టర్ మురగదాస్ వీరిద్దరి కోసం ప్రత్యేక స్టోరీ కూడా రెడీ చేసినట్లు టాక్. అయితే, ఇద్దరు హీరోలు ఇప్పటికే ఇతర ప్రాజెక్ట్‌లలో బిజీగా ఉండడంతో, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయినట్లు సమాచారం. ఈ మల్టీస్టారర్ ఇప్పుడు చేస్తే పాన్ ఇండియా లెవల్లో బ్లాక్ బస్టర్ కావడం ఖాయం అంటూ జోస్యాలు చెబుతున్నారు. ప్రభాస్- మహేష్ బాబుని ఒకే తెరపై చూస్తే ఆ కిక్కే వేరప్పా అని అంటున్నారు. ఇక మహేష్ బాబు క్రేజ్ ఇన్నాళ్లు సౌత్ పరిశ్రమ వరకు మాత్రమే పరిమితమై ఉండేది. ఇక ఇప్పుడు రాజమౌళి సినిమాతో ఎల్లలు దాటడం ఖాయం. మహేష్ బాబు ఇప్పుడు డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వంలో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. ఈ మూవీలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాని రాజమౌళి ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా విడుదలపై పూర్తి క్లారిటీ లేదు. కాగా, మహేష్ బాబు-ప్రభాస్ కాంబోలో సినిమా ఎప్పుడు రూపొందుకుంటుందా అని ఫ్యాన్స్ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

## రెడ్ డ్రెస్‌లో సెగలు పుట్టిస్తోన్న శ్రీలీల



ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది.పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది.పెళ్లి సందడి తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా లు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా లు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి.తర్వాత మళ్లీ పుష్ప2 లో కిసక్కి డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,